

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 7 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 19






అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

రూ.4.35 కోట్ల వ్యయంతో వరంగల్ (తూర్పు) లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి

# రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధే ధ్యేయం

**వరంగల్, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య:** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, మిగతా 2లో..

## మా సారు మాకు కావాలి

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల ధర్నా

2 లో





4 లో

పోలీస్ కంట్రోల్ రూం ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

## పాత కక్షలతోనే బాసిద్ హత్య

హత్య కేసులో నిందితులైన ఆరుగురి అరెస్ట్

వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు




2 లో

## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం

మూత పడనున్నఆలయాలు

2 లో



## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం

# మూత పడనున్నఆలయాలు

హనుమకొండ, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: నేడు సంపూర్ణ చంద్రగ్రహణం దృష్ట్యా ఆలయాలు మూని వేయనున్నారు. గ్రహణ వేదను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దేవాయలను మూసి వేయనున్నారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఆదివారం అమ్మ వారికి పూజాదికాలన్ని పూర్తి చేసి మధ్యాహ్నాం 1 గంట వరకు ఆలయం మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో రామల సునీత తెలిపారు. గ్రహణం మోక్షం అనంతరం సోమవారం ఉదయం ఆలయాలు తెరిచి శుద్ది , సంప్రోక్షణ అనంతరం ఆలయం లో ఉదయం 7 గంటలకు భక్తులకు సర్వదర్శనం , ఆర్జిత సేవలు ఉంటాయని తెలిపారు.

## మా సారు మాకు కావాలి

### గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల ధర్నా



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హిందీ టీచర్ గా ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న ధారావత్ రాజును పై అధికారులు డిప్యూటేషన్ పై బాలసముద్రంలోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు తమ సారు తమకు కావాలంటూ శనివారం పాఠశాల గేటు వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు మాట్లాడుతూ రాజు సారు ఎటువంటి తప్పు చేయలేదని తమను కన్న తండ్రిలా చూసుకునే వారని తెలిపారు.అసలు తప్పు చేసిన వారిని పాఠశాలల ఉంచి తమసారును వేరే పాఠశాలకు పంపించడం భాదాకరమన్నారు. ఇప్పటికే గణితం సబ్జెక్టుకు సంబందించిన ఉపాధ్యాయుడు లేరని పై అధికారులు వెంటనే స్పందించి తమను బాధ్యత యుతంగా చూసుకునే రాజు సార్ ను తమ పాఠశాలకు పంపించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా పై అధికారులు వచ్చేవరకు లేచేది లేదంటూ విద్యార్థినీలు భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఆర్డీవో డిఎస్ వెంకన్న ఆశ్రమ పాఠశాలను వచ్చి విద్యార్థినీలతో మాట్లాడగా వారు ససేమిరా ధర్నాను విరమించకపోవడంతో విషయాన్ని కలెక్టర్ కు సెల్ ఫోన్ ద్వారా ఆర్డీవో వివరించగా నెలరోజుల తరువాత రాజు సార్ ను ఇదే పాఠశాలకు పంపిస్తామని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ సెల్ ఫోన్ ద్వారా ఆర్డీవోతో విద్యార్థులకు వినపడేలా మాట్లాడి హామీ ఇచ్చారు. కలెక్టర్ మాటలు విన్నటువంటి విద్యార్థినీలు ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ వేణు, ఎస్సై వినయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత కక్షలతోనే బాసిద్ హత్య

### హత్య కేసులో నిందితులైన ఆరుగురిఅరెస్ట్

వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్: పాత కక్షలను దృష్టిలో ఉంచుకొనే జిల్లా కేంద్రానికి చెందిన బాసిద్ ను హత్య చేశారని భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గతమంగళవారం ఆరుగురు నిందితులు రాదపాక భాస్కర్ అలియాస్ బబ్లు,బుస్స ప్రశాంత్ అలియాస్ సోను ,గాజుల కుషాల్ , పందిల్ల శ్రవణ్ అలియాస్ పవన్, బరిగల ప్రణయ్,చొప్పరి నవీన్ ఈ వ్యక్తులు భూపాలపల్లిలో మృతుడు బాసిద్ ను కారు లో బలవంతంగా ఎక్కించుకొని మేడారం శివారులోన అటవి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ కత్తితో కిరాతకంగా పొడిచి చంపి, మృతదేహం పై పెట్రోల్ పోసి నిప్పంటించారని తెలిపారు.ఈ కిడ్నాప్,హత్యలో పాల్గొన్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐ దొమ్మాటి నరేష్ కుమార్, గౌడ్ భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి..

అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్దంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామని, అందులో భాగం గా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ





చేయడతామని తెలిపారు. కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల నుండిఅనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి, శిరీష్ ,కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత ,భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ,ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, డిఏఓ విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో యూరియా పంపిణీపైసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 23,749.296, మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిపామని, ఈ రోజు 750, మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరుగుతుందని, ఇంకా వచ్చే యూరియా ను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలు చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు, జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,వ్యవ సాయ శాఖ అధికారులు, మండలాల వారీగా రైతులకు ముందస్తు సమాచారంతో యూరియాను ప్రణాళిక ప్రకారం ఆన్లైన్ విధానం ద్వారా పిఓఎస్, రిజిస్టర్లు లలో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న నిల్వలను తనిఖీ చేస్తూ కలిగి ఉన్న స్టాకును రైతులకు అమ్మకాలు చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, అక్రమ నిల్వలు, ప్రభుత్వ నిబంధనలకు





విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులను గుర్తించి ఇప్పటికే వారి లైసెన్సులను క్యాన్సల్ చేయడం జరిగిందని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బంది పెడితే శాఖ పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.కొనుగోలు అధికంగా ఉన్న కేంద్రాలలో అదనపు క్యూ లైన్లు, త్రాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలను అన్ని ఏర్పాట్లు కల్పించి, న్యానో యూరియా పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు, రైతులకు అనుకూలమైన సమయం ఉదయమే కొనుగోలు ప్రారంభించాలని సూచించారు, కేంద్రాల వద్ద యూరియా ప్రస్తుత స్టాకు వివరాలను ప్రదర్శించాలని అన్నారు,జిల్లా,నియోజకవర్గ, మండల స్థాయి,లలో యూరియా పంపిణీ చేయు తేదీ సమయాలు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.యూరియా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీస్,రెవెన్యూ, వ్యవసాయ, సహకార, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, తదితర సిబ్బందిని నియమించాలని సూచించారు.సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, లెనిన్ వత్సల్ టోప్పో, అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు ప్రత్యేక అధికారులకు, తాసిల్దార్లకు, ఎంపీడీవోలకు, యూరియా అమ్మకాలపై పలు సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డి.ఎస్.పి లు తిరుపతిరావు, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార, రెవెన్యూ, పోలీస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

వరంగల్ లీగల్ సెప్టెంబరు6 మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ లోని వయో వృద్దుల డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజెన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డాక్టర్.కె పట్టాభి రామారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వయోవృద్దులు అంటే వృద్ధులే కాదని అనుభవం కలిగిన వ్యక్తులని అలాగే వారిని వారి యొక్క హక్కులను గౌరవించి కాపాడాలని అన్నారు. న్యాయవాదులు వయో వృద్దుల యొక్క కేసులను త్వరితగతిన పూర్తి అయ్యేలా న్యాయమూర్తుల దృష్టికి తేవాలన్నారు. వయోవృద్దుల లీగల్ ఎయిడ్ క్లినిక్ గురించి మాట్లాడుతూ దృష్టికి. తేవాలన్నారు. ఈ వయోవృద్ధుల లీగల్ ఎయిడ్ క్లినిక్ లను పట్టణాలలోనే కాకుండా మండల పరిధిలో, గ్రామా పరిధిలో ఏర్పాటుకు సహకారం చేస్తామన్నారు న్యాయ సలహా, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్లను రూపొందించడంలో సహాయం చేయడం లీగల్ ఎయిడ్ క్లినిక్ యొక్క బాధ్యత అని తెలిపారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతి బుధవారం, శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఎటువంటి సమస్యలనైనా ఈ క్లినిక్ లో తెలియపరిచి, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించవచ్చన్నారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి




క్షమా దేష్పాండే, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా ట్రిబ్యునల్ సభ్యులు అనిత రెడ్డి, దేవాచారి, నాగులగాం నరసయ్య, రేపాల నర్సింహారాములు, దామోదర్, గోకారపు రాజేందర్, గంటి సాంబయ్య, సత్యనారాయణ, భూశిరెడ్డి వివిధప్రాంతానుండి వందమంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ వద్ద శుక్రవారం టాటా ఏసీ ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందిన కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి పరామర్శించారు. మండలం లోని భావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన కల్వాల సంజీవ్,, కొడపాక నర్సయ్య లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహాలను పోస్టు మార్టం అనంతరం శనివారం గ్రామాన్ని తీసుకొచ్చారు. ఇరువురి కుటుంబాలను గూట్ల తిరుపతి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు నంద రాజు, ఐలయ్య, భీమ్ రావు , తిరుపతి రావు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి




హసన్ పర్తి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): పత్రికలు ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి లాంటివని, ప్రతి రోజు ప్రపంచం నలుమూలలా జరిగే విషయాలను ఎప్పటికప్పుడు పత్రిక ద్వారా చేరవేసే పాత్రికేయుల కృషి అభినందనీయమని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం. రాజేశ్వర్ రావు అన్నారు.శనివారం జర్నలిస్ట్ డే ను పురస్కరించుకొని క్లబ్ అధ్వర్యంలో స్థానిక బాలాజీ గార్డెన్స్ లో సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. పత్రికొక్కటున్న పదివేల సైన్యం, పత్రికొక్కటున్న మిత్ర కోటి పత్రిక లేకున్నా రక్ష లేదు ప్రజలకు అని వార్తా పత్రికల ప్రాధాన్యతను గురించి నార్ల వెంకటేశ్వర్ రావు ఆనాడే చెప్పాడని, దిన, వార, పక్ష,మాస, త్రైమాసిక, సంవత్సర పత్రికలుగా ప్రజలకు విజ్ఞానాన్ని లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులైన సయ్యద్ అహ్మద్, వేల్పుల ఓదెలు, ఎలుక రాజు సదానందం, కందుకూరి సంజీవ్, గడ్డం సంపత్, నద్దునూరి బాబు, పోగుల రాజకుమార్, నేదునూరి సునీల్, దాడి చిరంజీవి, ఎస్. రాజు, సంఘాల బాబు, సిహెచ్. శ్రీనివాస్, కనుకుంట్ల సతీష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్




కోశాధికారి ఎన్. మాధవశంకర్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరి ఎ. శంకర్,జోన్ ఛైర్మన్ ఎన్. సుధీర్, మాజీ అధ్యక్షులు మంచెన శ్యామ్ సుందర్, బెలిదె లక్ష్మణ్ పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు



వర్ధన్నపేట సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీ బరిగల దేవయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి బ్యూల బ్యాట్రిస్ లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డులు అందుకున్నారు. సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని ఆకుతోట గార్డెన్స్ లో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు చేతుల మీదుగా ఉపాధ్యాయులు బరిగల దేవయ్య, బ్యూల బ్యాట్రిస్ లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా శాలువాలతో సత్కరించి మేమేంటో, సర్టిఫికెట్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్కు బంగారు బాటలు వేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులుగా విద్యార్థులకు ఉత్తమ విద్య బోధన, పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా కృషి చేసినందుకు గాను జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి అవార్డులు అందజేయడం జరిగిందని వారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు బరిగల దేవయ్య, బ్యూల బ్యాట్రిస్ లు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డులు అందించిన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద, డి ఓ రంగయ్యా నాయుడు, సహకరించిన మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నేతల పరామర్శ




వర్ధన్నపేట సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన పేట మండలం, ఇల్లంద గ్రామంలో తక్కలపెల్లి.రాఘవులు నాన్న తక్కలపెల్లి కళింగ రావు(70) అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి. దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం టిఆర్ఎస్ నేతలు కళింగరావు భౌతిక దేశాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నామనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరు సోమయ్య, నల్లబెల్లి మాజీ ఎంపీటీసీ దుగ్యల జ్యోతి మాధవ రావు, మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి, సిల్వర్.కుమారస్వామి, ఎరుకొండ. వేణుగోపాల్ రావు, బొచ్చు.యాదగిరి, కంజర్ల రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి.ఏళ్ల స్వామి, ఎంపీటీసీ గొడిశాల.శ్రీనివాస్, పిట్టల.రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో మార్మోగిన గణపతి నామస్మరణ



## గణపతికి అన్నాభిషేకం, భక్తులదీక్ష విరమణ

వరంగల్ లీగల్: 6 సెప్టెంబర్ :మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ గణపతి గా బాసిల్లుతున్న హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ, కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం దేవాలయంలో గణపతి స్వామి వారికి విశేష అన్నాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. గణపతి దీక్ష స్వాములకు జ్యోతి దర్శనం అనంతరం మండల దీక్ష, అర్ధ మండల దీక్ష ,షోడశ దీక్ష, ఏకాదశ దీక్ష తీసుకున్న స్వాములందరూ దీక్ష విరమణ ,ఇరుముడి కార్యక్రమాన్ని దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ, దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టు కొని కాజీపేట పురవీధుల్లో నగర సంకీర్తన విశేషంగా నిర్వహించారు. దీక్ష విరమణ చేసిన స్వాములకు, భక్తులకు అన్నపూర్ణ భవన్లో అన్నదానాన్ని నిర్వహించారు. దేవాలయంలో





ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు శ్వేతార్క దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పిఆర్వో మణిదీప్, గంటా శ్రీనివాసరావు, వలపదాసు శ్రీనివాస్, శ్రావణి, పద్మ, దేవాలయ కార్యకర్తలు ఉత్సవాల ఇన్చార్జ్ తుమా శ్రీనివాస్ అమర్నాథ్, మహేష్ రెడ్డి, పవన్ కుమార్, సాత్విక్, యశ్వంత్, పిట్టల రమేష్ బాబు, సునీత, మల్లికా, అరుణ, ఉమారాణి, లక్ష్మీ, కల్పన, సరోజ, అనురాధ, కవిత, వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జన తీరును పరిశీలించిన మేయర్

## చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 06 మేజర్ ,న్యూస్ సూర్య: వినాయక నిమజ్జనం తీరును నగర మేయర్ గుండు సుధారాణి శనివారం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద క్షేత్రస్థాయిలో సందర్శించి నిమజ్జన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని శుక్రవారం నుండి పూర్తి స్థాయి లో నిమజ్జనం ప్రారంభం అయిందని అట్టి ప్రక్రియ కొనసాగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ క్రేన్లు అందుబాటులో ఉంచడమే కాకుండా విద్యుత్ లైట్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నిమజ్జనం అయిపోయేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృషితకు అవార్డు అందజేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ, కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం ,ఆగస్టు 06, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలకేంద్రం లోని ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపాల్ జనగామ కృషిత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం లో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు,, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ వారిని వివిధ రంగాల్లో దేశ , విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రిన్సిపల్ కృషితను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాతో సన్మానించి, షీల్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృషిత మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 21వ శతాబ్దం నైపుణ్యాలు, ఆధునిక విద్య బోధన అందిస్తూ అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది ఉత్తమ పౌరులను దేశానికి అందించడమే లక్ష్యంగా ఆదర్శ విద్యా సంస్థ 36 ఏళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృషిత ను ట్రస్మా ప్రతినిధులు, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు,



కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, ట్రస్మా ప్రతినిధులు సాంబయ్య, సంపత్ రావు, తదితరులు ఉన్నారు



# పోలీస్ కంట్రోల్ రూం ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 06 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ శనివారం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం ను సందర్శించారు. కంట్రోల్ రూం లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి, అత్యవసర కాల్స్ స్వీకరణ, స్పందన విధానం, డయల్ 100 కార్యకలాపాలను సమీక్షించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి కాల్ను అత్యంత జాగ్రత్తగా, తక్షణమే స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతో విధులు నిర్వహించాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా కంట్రోల్ రూం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# యూరియా పంపిణీ లో ప్రతిపక్షాలు అవగాహన లేకనే ఆరోపణలు

కాటారం, ఆగస్టు 06, మేజర్ సూర్య న్యూస్ : యూరియా పంపిన విధానంలో అవగాహన లేకనే బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూనురి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ లు పేర్కొన్నారు. కాటారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి నాయకుడు చల్ల నారాయణరెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు లు అవగాహనా లేకుండా అనాలోచితంగా మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు. యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయబడుతుందని, రైతులకు కావలసిన యూరియాను అంచనా వేసి ఆయా రాష్ట్రాలకు పంపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని పేర్కొన్నారు. యూరియాకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా యూరియా కొరతను రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై నిందలు వేయడం, పత్రికా సమావేశాల్లో మాట్లాడడం ప్రతిపక్ష పార్టీల నాయకుల అవివేకానికి నిదర్శనమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొదటి నుండి రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని రైతులపై ఏడు నల్ల చట్టాలు చేసి బలవంతంగా రుద్దగా యావత్ దేశం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ఆ చట్టాలను తొలగించేలా చేయడం జరిగిందని, దేశ సంపదను అంబానీ, అదాని చేతుల్లో పెట్టడానికి కార్పొరేట్ వ్యవస్థను తీసుకురావడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని దానికి పూర్తి బాధ్యత మా బిజెపి పార్టీ ఇదేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ దేనని సాక్షాత్తు చట్టాలు తెలిసిన వ్యక్తి



బిజెపి పార్టీకి చెందిన ఎంపీ రఘునందన్ రావుపత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగిందని, ఆపరేషన్ సింధూర్ వల్ల యూరియా రావడంలో ఆలస్యం జరిగిందని అందుకు పూర్తి బాధ్యత మాదేనని ఇబ్బందులకు కారణం కూడా మా బిజెపి పార్టీ దేనని రఘునందరావు అంగీకరించడం జరిగిందని అన్నారు. చల్ల నారాయణరెడ్డి పుట్ట మధు మతిభ్రమించి మా నాయకులు శ్రీధర్ బాబు, శ్రీను బాబులపై అనవసరంగా ఆరోపణలు చేస్తూ ఉన్నారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆంగోతు సుగుణ, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కుంభం స్వప్న, మాజీ సర్పంచ్ వంశవర్ధన్ రావు, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, కొట్టే శ్రీహరి, జాడి రమేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలి




### మహిళా సాధికారత జిల్లా ఇంచార్జ్ అనూష

చిట్యాల, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్: సోషల్ మీడియా పట్ల మహిళలు అప్రమత్తంగా ఉంటూ మెలకువలు పాటించాలని జిల్లా మహిళా సాధికారత ఇన్చార్జ్ మిషన్ కోఆర్డినేటర్ అనూష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల సమైక్య కార్యాలయంలో ఎంపీడీవో జయ శ్రీ అధ్యక్షతన మహిళా సాధికారికత పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ, విద్య కోసం బేటి బచావో బేటి పడావో పథకం అమలు





చేస్తుందన్నారు. ఈ పథకాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఆడపిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఫోక్సో చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్త ఉండాలన్నారు. వాట్సప్ ఇన్ స్టాగ్రామ్ లో ఫొటోస్ పెట్టడం వల్ల సైబర్ నేరగాళ్లు ఫోటో మార్ఫిడి చేస్తారని తెలిపారు. మహిళల హక్కులు, సేవలు ఆడ మగ సమానమేనని, బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ నిర్ధారణ చట్టం నేరమని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, వృద్ధులు 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద, మమత, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏపీఎం మంజుల, అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, జ్యోతి, సంధ్యారాణి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రౌబెల్ పాఠశాల ఉపాధ్యాయుడు జగన్ కు ఉత్తమ పురస్కారం



గణపురం,రూరల్ సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ఫ్రాబెల్ పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ల చేతుల మీదుగా సుంకరి జగన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ప్రిన్సిపాల్ ,పబ్బ శివ శంకర్ గౌడ్ , డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం జగన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# రికార్డులో ఉన్నభూమి పొజిషన్ మీద లేదు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్06,మేజర్ న్యూస్(సూర్య):రికార్డుల్లో ఉన్న భూమి పొజిషన్ మీద లేదని తమ భూమిని తమకు చూపించాలంటూ బాధితులు కోరారు. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త సర్వేనెంబర్ 112 లోగల 5 ఎకరాల 26 గుంటలు అలాగే సర్వే నెంబరు 111 లో 3 ఎకరాల 14 గుంటల భూమిని తమకు విక్రయించడం జరిగిందని అందులో రికార్డులో మొత్తం 9 ఎకరాలు భూమి కలదని పొజిషన్ లో ఒక ఎకరం 10 గుంటల భూమి తక్కువగా ఉందని ఆ భూమిని తమకు ఇవ్వాలంటూ బాధితులు కస్తూరి కృష్ణమూర్తి, నక్క జగదీశ్వర్ కోరారు. శనివారం వారు మాట్లాడుతూ సదరు మాజీ సర్పంచ్ భర్త నాగరబోయిన యాదగిరి గ్రామంలో తనపేరుమీద గల 112 సర్వే నెంబర్ లో 5 ఎకరాల 26 గుంటల భూమిని కస్తూరి కృష్ణమూర్తికిఅదేవిధంగా 111 సర్వేనెంబర్ లోని 3 ఎకరాల 14 గుంటల భూమిని నక్క జగదీశ్వర్ కు 2021లో విక్రయించి 2022లో రిజస్ట్రేషన్ చేయించడం జరిగింది.తీరా పొజిషన్ మీదికి వెళ్లి చూస్తే కృష్ణమూర్తికి 10 గుంటలు, నక్క జగదీశ్వర్ కు 1 ఎకరం భూమి తక్కువగా ఉంది. దీనితో బాధితులు పెద్దమనుషులను ఆశ్రయించగా యాదగిరి పొజిషన్ మీద లేని భూమికి డబ్బులు తిరిగి ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. సదరు వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని సర్వేయర్ ను తీసుకువస్తే రెండు సర్వే నెంబర్లలోని మొత్తం భూమిని కొలువనివ్వడం లేదని వాపోయారు. కావున ఎకరం పది గుంటల భూమిని తమకు ఇవ్వాలని లేదా ఆభూమికి సంబందించిన డబ్బులైన ఇవ్వాలని బాధితులు కోరారు.

# కేసీఆర్ కుటుంబాన్ని, బిఆర్ఎస్ నేతలను తెలంగాణ నుంచి తరిమికొట్టాలి



## వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య

వర్ధన్నపేట సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకు తిన్న కేసీఆర్ కుటుంబాన్ని, బి ఆర్ ఎస్ నేతలను తెలంగాణ నుంచి తరిమి కొట్టాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ లు పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాపాలు ఎమ్మెల్సీ కవిత రూపంలో బయటపడుతున్నాయి.దోచు కున్న ప్రతి పైసా బిఆర్ఎస్ నేతలు కక్కాల్సిందే అని డిమాండ్ చేశారు. పదేళ్ల కిందట కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులు, ఇప్పటి ఆస్తులకు పొంతనే లేదన్నారు.కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ మొదలైతే బీజేపీ నీ మేనేజ్ చేసుకోవడం బిఆర్ఎస్ కు చాలా అవసరం ఈ రెండు పార్టీల మధ్య భవిష్యత్ లో జరుగబోయే రహస్య ఒప్పందాలకు అడ్డంకిగా ఉన్న కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో నిర్ణయాలు చేసే వాటిలో కవిత కూడా ఒక్కరు ఆమె భాగస్వామ్యం లేకుండానే అవినీతి జరిగిందా? వాటాల పంపకాల్లో తేడాల వల్లే కవిత కొట్లాడుతుందని ఎద్దేవా చేశారు.హరీష్ రావు, సంతోష్ రావు ల వెనుక ఉండాల్సిన కర్మ కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి సర్కారు కు లేదన్నారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ కమిషన్ ను నియమించి ఆ కేసును లోతైన విచారణ కోసం సీబీఐ కి అప్పగిస్తుండడంతో కాళేశ్వరంలో అవినీతి బయటపడుతుందని కేసీఆర్ కుటుంబములో పంచాయతీ మొదలైందన్నారు. రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబాన్ని,బి ఆర్ ఎస్ నేతలను తెలంగాణ నుంచి తరిమికొట్టాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ తుళ్ల రవి, టెంపుల్ డైరెక్టర్ నూనవాత్ భీమా నాయక్,చిటూరి రాజు, చిదుముల్ల భాస్కర్, గుజ్జ రవీందర్ రెడ్డి, బండారి సతీష్ గౌడ్, ఎండి అక్బర్, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాల్లపెల్లి యాదగిరి గౌడ్,మరుపట్ల సాయికుమార్,బూర అశోక్ గౌడ్, ఎలికట్టే చిన్న రాజు, దుబ్బాక శివ, మల్లెపాక సమ్మయ్య పాల్గొన్నారు.

## మండల కబడ్డీ అసోసియేషన్ కమిటీ చైర్మన్ గా ఎల్లయ్య



జఫర్ గడ్, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా మంచాల ఎల్లయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ మండల కబడ్డి అసోసియేషన్ చైర్మన్ ఎన్నికకు సహకరించిన కబడ్డి అసోసియేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన కబడ్డీ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.కబడ్డి అసోసియేషన్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో కౌలు రైతు సూసైడ్



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య: ఆర్థిక ఇబ్బందులు తలెత్తి ఓ రైతు తన పంట చేను వద్ద పురుల మందు తాగి సూసైడ్ చేసుకున్నాడు.ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై అశోక్ కథనం ప్రకారం మండలంలోని పెద్దకొమటిపల్లి గ్రామానికి చెందిన బండి గోపి (45) అనే వ్యక్తి కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఎఫ్సీఐ గోదాంలో డైలీ వైస్ కూలీ చేసుకుంటూ విలేజ్లో రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కాగా గత మూడేండ్ల నుండి ఆర్థిక సమస్య తలెత్తి మధ్యానికి బానిసై సరిగా పనిచేయకుండా ఇంటివద్దే ఉంటున్నాడు.భార్య పిల్లలను పోషించడం కష్టంగా మారడంతో మన స్థాపనకి గురై బాధ పడుతుండేవాడు.అట్టి ఆర్థిక బాధలు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది తన కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమి వద్ద పంటకు పిచికారి చేసే పురుగుల మందు శుక్రవారం మధ్యాహ్నం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.స్థానికులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ట్రీట్మెంట్ నిమిత్తం హాస్పిటల్కు తరలించగా శనివారం తెల్లవారుజామున చనిపోయినట్లు మృతిని భార్య బండి రజిత కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న పిఓ చిత్ర మిశ్ర



మంగపేట, సెప్టెంబర్ 6, సూర్య (మేజర్ న్యూస్): మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామిని ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మహేష్ వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి మరియు ఆలయ విశిష్టతను వివరించి శేష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

పరకాల, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజులు వేడుకలు ఈద్గా మసీద్ వద్ద మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు 3 వేల మందికి కీర్ పాయసం ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిలాత్ కమిటీ సభ్యులు, పట్టణ ముఖ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు

గీసుగొండ సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): ఎంపీటీసీ ల వారీగా ఆయా మండల ప్రాదేశిక నియోజకవర్గ గ్రామాల్లో కాకుండా మరో గ్రామములో ఓట్లు నమోదు అయితే ఓటర్ల బదిలీకి అవకాశం వుందని ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయాలో తో పాటు 21 గ్రామాల్లో ఫోటో తో కూడిన జడ్పీటీసీ,ఎంపీటీసీ ఓటర్ల ముసాయి జాబితాను ఆయా గ్రామాల్లో పంచాయితి కార్యదర్శులు శనివారా నోటీస్ బోర్డులో పెట్టారని ఇన్చార్జి ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు తెలిపారు. గీసుకొండ మండలము లోని 21 గ్రామాలను 9 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గలుగా విభజించినట్లు ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా పై ఎమైన అభ్యంతరాలు ఉంటే 8 వ తేది వరకు తెలపాలన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 8న అన్ని రాజకీయ పార్టీల ప్రతిధులతో సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు.జిల్లా పరిషత్ ఎన్నికల అధికారుల అనుమతితో సెప్టెంబర్ 10 న ఓటర్లు తుది జాబితాను గ్రామాల్లో ప్రకటిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం మండలములోని 9 ఎంపీటీసీ స్థానాలకు గాను గ్రామాల్లో 28908 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 13979, స్త్రీలు 14928, అధర్స్ 01 గా ఉన్నారని ఎంపిడిఓ శ్రీనివాస్ లు తెలిపారు.

# తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే




### ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

### విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

### గురు పూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్: తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన, చేసి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులను విదేశాలకు పంపి ఆధునిక విద్యా విధానాలపై అధ్యయనం చేయించి అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 11 వేల ఉపాధ్యాయుల నియామకాలు, పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వాహనాలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. సర్కారు పాఠశాలల్లో సీటు కావాలనే పరిస్థితి రావడం లక్ష్యమని, అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు సీఎస్ఆర్, సిడిపి, మినరల్ డెవలప్మెంట్ నిధులు వినియోగిస్తామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందరం కలసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ద్యేయమని, విద్యకు ప్రధమ ప్రాధాన్యతనివ్వడమేనని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సమాంతరంగా కృషి చేస్తున్నామని, గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధం అయ్యానని. తల్లి లెక్చరర్ తండ్రి ప్రిన్సిపల్ కావడం తన ఉన్నతికి దోహదపడిందని కాబట్టే తాను ఐ ఏ ఎస్ కాగలిగానని తెలిపారు. ఉపాధ్యాయులు కృషిని అభినందిస్తూ, ఇదే కృషితో మన జిల్లా ఉత్తమ ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అంతకు ముందు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






## భారీ ధర పలికిన వినాయకుడి లడ్డు



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ముప్పనపల్లి గ్రామంలో ఎన్నడు లేనంతగా లడ్డు 21,001 రూపాయికి పలికింది. ముప్పనపల్లి గ్రామంలో బొడ్రాయి వద్ద గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలంపాటను నిర్వహించారు. వేలం పాటలో మండలంలో ఏ గ్రామంలో లేనంతగా 21, 001 రూపాయలను చెల్లించి అదే గ్రామానికి చెందిన వెన్నంపల్లి వెంకటేష్,మౌనిక దంపతులు లడ్డును సొంతం చేసుకున్నారు. మారుమూల ప్రాంతంలో లడ్డు ఈ ధరకు వేలంపాటలో పోవడం ఇదే మొదటిసారి.



## తూముకు మరమ్మత్తు పనులు

తాడ్వాయి సెప్టెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఉన్న కాంభోజరాజు చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తూము లీకేజీ తో వృధాగా పోతున్న నీరు ను శనివారం ఐ బి డిఈ సదయ్య సిబ్బందితో కలిసి లీకేజీ నీళ్లను బయటికి వెళ్లకుండా ఇసుక బస్తాలతో నింపి మరమత్తు పనులు చేపట్టారు.త్వరలోనే తూము మరమ్మత్తు పనులకు 18 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని నిధులు మంజూరు అయిన వెంటనే మరమ్మత్తు పనులు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈలు ప్రశాంత్,రాజా,వర్క్ ఇన్స్పెక్టర్ రవి,శ్రీనివాస్, రమేష్ లత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తాడ్వాయి సెప్టెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన కల్లెబోయిన దేవేందర్ ముదిరాజ్(50) గత కొన్ని రోజులుగా ఆరోగ్యంతో మృతి చెందగా శనివారం వారి కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి నాగజ్యోతి ,జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు ఆదేశానుసారం సందర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా యాబై కేజిల బియ్యం, 2500రూపాయలు ఆర్థిక సాయం అందించారు.వారికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు చల్ల రజనీకర్ రెడ్డి,సీనియర్ నాయకులు పిన్నిటి యాది రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఆలేటీ ఇంద్రారెడ్డి,సీనియర్ నాయకులు అలేటి మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ చీమల శ్రావణ్,గట్టు భారత్,గట్టు వంశీ, బండారి అనిల్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



### ప్రశాంతంగా నిమజ్జనం జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య: తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. నెల్లుట్ల చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జన తీరును అలాగే వివిధ శాఖల ద్వారా చేసిన ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు





ముందుగా కలెక్టర్ నిమజ్జనం కోసం తీసుకొచ్చిన గణనాథునికి పూజలు చేయడం తో పాటు నిమజ్జనం జరిగే తీరును స్వయం గా పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు జారీ చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపకశాఖ అధికారులు నిమజ్జన పూర్త యింతవరకు అలర్ట్ గా ఉండాలని తెలిపారు. నిమజ్జనం కోసం 2 క్రేన్లు, 2 తేప్పలు, 25 మంది సిబ్బంది, పదిమంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు ఆదేశాలను, సూచనలను జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కలెక్టరేట్ లో క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య: క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ హనుమకొండ జిల్లాకు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకాంక్షించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 30, 31 వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్ లో అథ్లెటిక్స్ లో అండర్-16 బాలికల విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన బాలికలు, ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో





జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పదిమంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రశంసించి మాట్లాడుతూ గుంటూరులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలను సాధించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, కోచ్ లు శ్రీమన్నారాయణ, రమేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే భవన నిర్మాణాలకు అనుమతులు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### నగరం లోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలనలు



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం అక్యూపెన్సీ సర్టిఫికెట్ జారీ కోసం నగర పరిధి లోని బాలసముద్రం వడ్డేపల్లి సుబేదారి శాయంపేట ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే క్రమం లో వాస్తవ సమాచారాన్ని సూచించిన ధృవ పత్రాలను జత చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించే క్రమం లో సర్టిఫికెట్ లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఏసిపి లు రజిత ,ఎర్షాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద పాఠశాలలో గురుపూజోత్సవం



శాయంపేట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని పెద్ద కోడెపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో శనివారం గురుపూజోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులకు దుస్తులు బహుకరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బ్యాడ్జీలు అలంకరించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి,వేద,సౌందర్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



**నిండిపోయిన మురికి కాలువలు**

**పంచాయతి కార్యదర్శి నిర్లక్ష్యంపై మండిపడుతున్న గ్రామస్తులు**

జఫర్ గడ్, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: కునూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్యమంతా అస్తవ్యస్తంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాకర్త్ సోమయ్య అన్నారు. మండలం లోని కూనూర్ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్యంపై వాడవాడను సర్వే చేయడం జరిగింది. మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువలో చెత్తాచెదారం పేరుకపై వాటర్ రోడ్లపైకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పేర్కపోయిన కాలువలను సిబ్బందిచే శుభ్రం చేయించవలసిన కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల కాలవలో పేరుకుపోయిన చెత్తాచెదారం తీయడం లేదని అన్నారు. గ్రామంలో పూర్తిగా పారిశుధ్యం దెబ్బతిన్నది. గ్రామంలో ఎక్కడ చూసిన మురికి కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుందని అన్నారు. మురికి కాలువలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని చూసిన గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. గ్రామంలో వీధుల పక్కన నిల్వ ఉన్న మురుగునీరు దోమలకు ఆవాసలుగా మారి తీవ్రంగా వృద్ధి చెందుతున్నాయి.

దీంతో దోమల విపరీతంగా పెరగడం వల్ల గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, విష జ్వరాలు , పెరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే పై అధికారు లు పట్టించుకుని కూనూరు గ్రామంలో పారిశుధాన్ని క్లియర్ చేయవలసిందిగా కోరుచున్నారు. అంతర్గత రోడ్లను, మురికి కాల్వలను వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాయపురం బిక్షపతి ,సకినాల కొమరన్న, సాగ యాదగిరి, ఓరిగంటి కుమారస్వామి, సుతారి వీరమల్లు, అనుమండ్ల కనకయ్య, శ్రావణ బోయిన వరమ్మ, ఓరుగంటి ఉపేంద్ర, ఓరుగంటి రమ, ఎండి తాజు, ఇల్లందుల వెంకటయ్య, మల్లయ్య, ఇల్లందుల రమేష్, వీరమ్మ, అనుమల కనక లక్ష్మి ,ఓరుగంటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే సమాధానం ఇవ్వని ఎంఈఓ

**బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్**



పరకాల, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కొరకు దరఖాస్తు చేసుకొని 55 రోజులు గడుస్తున్న పరకాల ఎంఈఓ రమాదేవి సమాధానం ఇవ్వడం లేదని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం కోరగా పరకాల ఎంఈఓ రమాదేవి ఇప్పటి వరకు సమాచారం ఇవ్వలేదన్నారు. సమాచారం కోసం పలుమార్లు కార్యాలయం చుట్టు తిరిగిన ప్రతిఫలం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ విద్యా సంస్థలు పేద విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్నారని తెలిపారు. అధికారుల అండ చూసుకొని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న ఎంఈఓ ఇప్పటి వరకు సమాచారం ఇవ్వలేదన్నారు. సోమవారం జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, పౌర సమాచార అధికారి అప్పిలేటుకు వెళ్లి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## బైకును ఢీ కొట్టిన కార్



కాటారం ,సెప్టెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద శనివారం సుమారు ఐదు గంటల సమయంలో కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది తోట శేఖర్ ను ఎర్టిగా కారు ఢీకొట్టడంతో శేఖర్ కు గాయాలు కాగా భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలిం చారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెళితే తోట శేఖర్ గ్రామపంచాయతీ నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో భూపాలపల్లి జిల్లా గడ్డిగాని పల్లికి చెందిన కారు డ్రైవర్ బౌతు మహేష్ కాలేశ్వరం వైపు వెళ్తున్న ఎర్టిగా కారు ఏపీ 15 బి ఎఫ్ 5707 నెంబర్ గల అతివేగంతో ఏపీ 36 ఎం 7229 హీరో హోండా స్పెండర్ ప్లస్ బండి పై సబ్ స్టేషన్ పల్లికి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర గాయాలైన తోట శేఖర్ ను 108 ద్వారా వంద పడకల ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు .ఎర్టిగా కారు డ్రైవర్ బౌతు మహేష్ ను కాటారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## బాధ్యత కుటుంబాల పరామర్శించిన బిజెపి నాయకులు

కాటారం, సెప్టెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వెంకట్ రెడ్డి, బండారి మల్లయ్య, పూసాల నరసయ్య కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి, మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బండ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన హనుమాన్ భక్తుల బృందం



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 06,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూర్ గ్రామంలో మీస(సుంక) కొమురయ్య ఇటీవల మృతి చెందాడు.ఈ సందర్భంగా శనివారం హనుమాన్ భక్తుల బృందం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తుల బృందం ఇనుగాల సంపత్ రెడ్డి, వంగ శ్రీనివాస్,దొంతూరి రవి ,తాళ్ళపెల్లి కిషోర్, ఇనుగాల రాజిరెడ్డి, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, పొన్న రాజు, కోట వాసు, తాళ్ళపెల్లి లింగమూర్తి, బత్తిని రాజు, చెరుకు స్వామి, కోట మల్లయ్య,తాళ్ళపెల్లి రాంబాబు, ఇనుగాల రవీందర్ రెడ్డి ,జాలిగపు నాగరాజు, పొన్న ఎల్లయ్య,కంచర్ల మనోహర్, బత్తిని సాయి బాబా,బత్తిని నాగేష్ , తాళ్ళపెల్లి త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఎంపిటిసిల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల



చిట్యాల, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్: మండలంలోని జెడ్పీటీసీ ఎంపీటీసీల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ శనివారం ఎంపిడీవో జయశ్రీ విడుదల చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల వివరాలు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వివరాలను కార్యాలయం బోర్డులో అందుబాటులో ఉంచినట్లు, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆమె కోరారు. పోలింగ్ కేంద్రాలు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై ఈ నెల 8న మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రగోత్తం రెడ్డి**
**పోస్టర్ ను ఆవిష్కరించిన రేగొండ ఎస్ఐ రాజేష్**

రేగొండ, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాదులో ఈ నెల 19న జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ రగోత్తం రెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు జంబుల రఘుపతి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఎస్సై రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్లంతా పాల్గొని విజయవంతం చేయాలని, ఫోటో, వీడియోల పైన, నూతన టెక్నాలజీ గురించి అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల రాజు, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా కోశాధికారి ఏల్దండి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, మండల కోశాధికారి బండి కమలాకర్, ఫోటోగ్రాఫర్లు జోరు సుదర్శన్, మోరే మొగిలి, సింగరి సతీష్, మల్లెబోయిన స్వామి, చుట్టాకుల సుమన్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్ రెడ్డి, పబ్బ నాగరాజు, కోల రాజు, బైకాని విజేందర్, ఖ్యాతం నాగరాజు, మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈఓ




తరిగొప్పుల సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు సరైన మార్గంలో నడిపించే గొప్ప మార్గదర్శి ఉపాధ్యాయులని తరిగొప్పుల మండల విద్యాధికారి జానకి అన్నారు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జెడ్పిహెచ్ఎస్ తరిగొప్పుల మండల కేంద్రం లోని పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు గురుపూజో త్సవం సందర్భంగా తరిగొప్పుల మండల విద్యాధికారి జానకి మరియు స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మండలంలో ఉన్న ఉపాధ్యాయులందరినీ ఘనంగా శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ప్రతి వ్యక్తి జీవితంలో గురు స్థానము ప్రముఖమైన పాత్ర వహిస్తుందని సమాజాన్ని దిశా నిర్దేశం చేసే పాత్రలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండలంలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## తన సేవలతో మెప్పించిన కల్పనాకుమారి

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు, ప్రజల హర్షం**

కొత్తపల్లిగోరి,(రేగొండ), సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న తిరునహరి కల్పనాకుమారి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శాలువా కప్పి, జ్ఞాపికలు, సన్మాన పత్రములతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, డిపిఆర్ఓ రామచంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు మత్స్యగిరి శ్రీధర్, రోహన్ సింహ, తంగళ్ళపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ.చంద్రశే ఖర్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. గ్రామస్థులు కూడా కల్పనాకుమారి విజయంపై అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ పురస్కారం



గణపురం,రూరల్ సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బసవరాజు పల్లి శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకల్లో ఈ అవార్డును వెంకటలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, యాదవ్ ప్రిన్సిపల్ సారయ్య లు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మాంటిసోరి ప్రధానోపాధ్యాయులు సునీష్



కాటారం, సెప్టెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి ప్రధానోపాధ్యాయులు సునీష్ అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం అని పురస్కరించుకొని రవీంద్రభారతిలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసులు, డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సునీష్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. హైదరాబాదులో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో సీఎం అవార్డులు ప్రధానం చేశారు. సునీష్ కు అవార్డు అందుకున్న సందర్భం గా మాంటిసోరి ఉపాధ్యాయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలి




## మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహబూబాబాద్ లో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కోసం 70 ఎకరాలు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. అన్ని వసతులతో కొత్త భవనం నిర్మించబోతున్నామని తెలిపారు. హాస్టల్లో విద్యార్థుల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థినీ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. తాము చదువుకున్న సమయంలో హాస్టల్లో చదువుకుంటూ ఎన్నో కష్టాలు వచ్చిన వారు చదువుపైనే దృష్టి పెట్టారన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎన్ని



కష్టాలు వచ్చినా విద్య మీద దృష్టి పెట్టాలి అని తెలిపారు. కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ,జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ , జేఎన్టీయూహెచ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన జ్యోతులను వెలిగించేది గురువు




## పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్

పరకాల, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: విజ్ఞాన జ్యోతులను వెలిగించేది గురువు అని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ఎస్ఎస్ఎస్ , ఐక్యూఏసి ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గు అనగా చీకటి రు అనగా వెలుగు అని అర్థం అన్నారు. అజ్ఞానమనే చీకటిని పటాపంచలు చేసి విజ్ఞాన జ్యో తులను వెలిగించేది గురువు అని , విద్యార్థులలోని అజ్ఞాన చీకట్లను తొలగించి వారి జీవితానికి వెలుగు బాటలు వేసేది గురువు అన్నారు. ఎస్ఎస్ఎస్ ప్రొగ్రాం



ఆఫీసర్ అశోక్ మోరే, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ జి. రామకృష్ణ లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎలిశాల అశోక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ టి. కల్పన, డాక్టర్ జి. పావని, డాక్టర్ జి. స్వప్న, రాజశ్రీ, బి. మహేందర్ రావు, డాక్టర్ కె. జగదీష్ బాబు, సమ్మయ్య, ఈశ్వర్, డాక్టర్ భీంరావు, డాక్టర్ డి. సంజయ్, సీనియర్ అసిస్టెంట్ ఆరట్ల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బుగులు వెంకన్న వార కల్యాణం

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) సెప్టెంబర్06,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోనిశ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వార కళ్యాణ వేదమంత్రోచరణలతో శనివారం అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవంలో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు , ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ ఈవో బి. లక్ష్మీ ప్రసన్న సూపరిండెంట్ వెంకటయ్య, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు అన్న ప్రసాదదాతలు రామ చంద్రాపురం వాస్తవ్యులు కప్పి నర్సింహ జ్యోతి దంపతులు,ములుగు కేశవ్ పూర్ వాస్తవ్యులు మండల రవీందర్ రెడ్డి నీరజ దంపతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులకు అహ్వానం

పరకాల, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్, పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బేతి సంతోష్ కుమార్ తెలిపారు. కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి బాటనీ విభాగంలో 1, మాతెమటిక్స్ విభాగం లో 1 అతిథి అధ్యాపక నియామకానికి అర్హతలు ఉన్న వారు దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో 5 5 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు , రిజర్వ్ కేటగిరిల లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అలాగే పిహెచ్ డి , ఎన్ఈటి , ఎస్ఈటి విద్య అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు ఈ నెల 8 వ తేది సాయంత్రం 5 గంటలలోపు అందచేయాలని, ఇంటర్వ్యూలు ఈనెల 9 వ తేదిన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ప్రిన్సిపల్ డాక్టర్ బేతి సంతోష్ కుమార్ తెలిపారు.

# ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

## ఎంపిడిఓ సుమనా వాణి



తాడ్వాయి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : ఓటర్ల జాబితా పై ఎంపీటీసీ ల వారీగా మండల ప్రాదేశిక నియోజకవర్గ అభ్యంతరాలు తెలుపాలని ఎంపీడీవో సుమనవాణి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామ పంచాయతీలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఆయా గ్రామాల్లో పంచాయితి కార్యదర్శులు నోటీస్ బోర్డులో పెట్టారని ఓటర్ల జాబితా పై ఎమైన అభ్యంతరాలు ఉంటే 8 వ తేది వరకు తెలపాలన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 8న అన్ని రాజకీయ పార్టీల ప్రతిధులతో సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు.జిల్లా పరిషత్ ఎన్నికల అధికారుల అనుమతితో సెప్టెంబర్ 10 న ఓటర్లు తుది జాబితాను గ్రామాల్లో ప్రకటిస్తామన్నారు తెలిపారు.

# ఘనంగా ఇనగాల జన్మదిన వేడుకలు

### ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం



పరకాల, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఇనగాల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రకాళి, పద్మాక్షి అమ్మ వార్ల ను ఇనగాల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బదిరుల ఉన్నత పాఠశాలలో అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకొని పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

పరకాలలో ... పరకాల పట్టణంలోని రాజధాని కేఫ్ వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఇనగా ల పాల్గొన్నారు. మొదట అంబేద్కర్ జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,




కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారి మధ్య ఇనగాల కేక్ కట్ చేశారు. అనంతరం వారు ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఇనగాల చారిటబుల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...**

ఇనగాల వెంకట్రాంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇనగాల చారిటబుల్ ఆధ్వర్యంలో దామెర మండలం గుడెప్పాడ్ లోని ఎన్ఎస్ ఆర్ కన్వేషన్ హాల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇనగాల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 220 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఇనగాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడారు. కార్యక్రమం ఇనగాల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడికి పాఠశాలలో ఘన సన్మానం


రేగొండ, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఎంజేపీ రేగొండ బాలుర పాఠశాల పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయుడు సీహెచ్.రాజేందర్ కు రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసింది. సెప్టెంబర్ 05న హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో ఎంజేపీ సొసైటీ సెక్రటరీ సైదులు చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రాజేందర్ ని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ అపర్ణ ఆయన చేసిన సేవలను కొనియాడి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు ద్వారకానాథ్, మానస, సరిత, పద్మ, రహీమున్నీష, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, సతీష్, సంజీవ్, పెండెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా ప్రదర్శన

### 8న మండల పరిషత్ లో అన్ని పార్టల ప్రతినిధులతో సమావేశం

### ఇంచార్జీ ఎంపీడీవో రాంమూర్తి



మల్హార్,సెప్టెంబర్06, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శనివారం రోజున ఎంపిటిసి,జడ్పిటిసి ఫోటో ఎలక్ట్రోల్ రోల్స్, పోలింగ్ స్టేషన్ల జాబితాలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డు పై ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి ప్రదర్శించారు. జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న రాత పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో 8వ తేదీన ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయడమైనదని ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి తెలిపారు.

## ఉచిత వైద్య శిబిర వెల్నెస్ ప్రోగ్రాం ప్రారంభం



**జనగామ టౌన్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య** దివంగత శ్రీమతి సుజాత శామ్యూల్ జ్ఞాపకార్థం దయానిలయంలో ఉచిత వైద్య శిబిరం మరియు ఆరోగ్య మరియు వెల్నెస్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది.(మధుమేహం, అధిక రక్తపోటు మరియు ఈ సి జి మొదలగు పరీక్షలను చేసి వైద్యుల సలహాలు అందించడం జరిగింది రెండు వందల మందికి ఉచిత పరీక్షలు చేసి అవసరమైన వారికి మందుల పంపిణి చేసారు. ఇంకా కీర్తిశేషులు సుజాత గారి జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు ఇరవై రామ్ గ్రామాల్లో నిర్వహిస్తామని సుజాతలాగా అకాల మరణం ఎవరు చెందకూడదని తపనతో డాక్టర్ హెలెన్ ముద్దమల్లె అమెరికా సంకల్పించారు ఈ కార్యక్రమాన్ని డా. కే ఎం జాన్ మరియు శ్రీమతి శ్రీ కె.జయమణి జాన్ ప్రారంభించారు, మేరీ లూయిస్ మెమోరియల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జెఫ్ మరియు డాక్టర్ రైన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## సోమక్క పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దరగాని రాములు మాతృమూర్తి దరగాని సోమక్క (85) మరణించగా శనివారం కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్ మాజీ వార్డు సభ్యులు సులుగూరి మహేష్ పాముకుంట్ల శ్రీనివాస్ జిట్టి కొమురయ్య దొంతిక మహేష్ మైనాల బక్కాజీ పడమటింటి కొమురయ్య ఉడుత రాజ్ కుమార్ దరగాని కృష్ణ జేరిపోతుల సాయిలు చెన్నూరి నర్సింగారావు పంతం సోమయ్య పెద్ది రవీందర్ కాశబోయిన మల్లేష్ బాషిపాక రాములు కత్తుల సుధాకర్ సుడిగెల మల్లేష్ పడమటింటి చిన్న బిక్షపతి మాసంపల్లి మల్లాజీ బండి కొండయ్య ఖమ్మంపాటి శ్రీను నీరసప్ప ప్రభాకర్ మేడబోయిన నరసయ్య మైనాల కిష్టయ్య వంగూరి వెంకన్న రాసోటి వీరస్వామి దరగానీ రాంనర్సయ్య దరగాని మైసరావు బనారి వెంకన్న ఇంగి యాదగిరి పెద్ది అంజయ్య దరగాని దినేష్ దరగాని ధర్మాజీ బాషిపాక నరసయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించిన స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్

**జనగామ టౌన్ సెప్టెంబర్ 6 మేజర్ సూర్య** జనగామ స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ లో వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు వినాయక నిమజ్జనం వేడుకలు అత్యంత వైభవంగా ఆనందోత్సాహాల మధ్య జరిగాయి పాఠశాల ప్రాంగణంలో ప్రతిష్టించిన శ్రీ గణనాథుడిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసి శోభాయాత్రగా తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నలసాని తిరుపతి రెడ్డి ప్రిన్సిపల్ రావుల ఉపేందర్ బాబు డైరెక్టర్ సి.హెచ్. తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నృత్యాలు, భజనలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో పూర్తయింది.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**జనగామ టౌన్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య** ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థులు సాధించే ఉత్తమ ఫలితాలే నిజమైన గురుదక్షిణ ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జనగామ నందు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ నలమాస సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలామాలను వేసి మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించి గురువులకు నిజమైన గురుదక్షిణ సమర్పించాలని, విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గురుదక్షిణ అని సునంద అభిప్రాయపడ్డారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ నలమాస సునీత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోని నాణ్యమైన విద్య విద్యార్థులకు లభిస్తుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ గురువులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులతో సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు కృష్ణయ్య, సంతోషి,ప్రభావతి, మీనా, కృష్ణవాణి, సంధ్య, వెంకటరెడ్డి, అచ్చయ్య, రత్నాకర్ లతోపాటు అధ్యాపకేతర బృందం ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.



## రిజ్వానా కుటుంబానికి 44 వేల రూపాయల ఆర్థిక సహాయం



### - పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్

**నర్సింహులపేట సెప్టెంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్.** బొడ్కా తండ పాఠశాలలో 9 సంవత్సరాలుగా పనిచేసి ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణంతో మరణించిన ఎండి రిజ్వాన మేడమ్ కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ తరపున 44000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు ఎర్రపూర్ణ చందర్ మాట్లాడుతూ పిఆర్టియు ఎల్లప్పుడు ఉపాధ్యాయుల పక్షాన పనిచేస్తుందని, ప్రతి సభ్యుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలియజేశారు. సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం) ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, ఉద్యోగి చనిపోతే వారి కుటుంబం వీధిన పడే పరిస్థితి వచ్చిందని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలలో మాటిచ్చిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రిజ్వానా కుటుంబానికి సహకారం అందించిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ్, జిల్లా నాయకులు భూక్యా నగేష్ నాయక్,కరుణాకర్ రెడ్డి, రఘునాథ్ పల్లి మండల ప్రధాన కార్యదర్శి మిత్రుడు బిట్ల వేణు కుమార్, పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్.. దోమలు!

- ప్రత్యేక పాలనలో దోమల నివారణపై అలసత్వం
- నిధుల లేమితో మూలనపడ్డ ఫాగింగ్ యంత్రాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య):** వానకాలం ముంగిట విష జ్వరాలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జ్వరాల కేసుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రత్యేక పాలనలో నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించడం లేదు. అసలే వర్షాకాలం అపరిశుభ్రత ఆపై చీకటి పడితే చాలు ఏ వార్డుకి వెళ్ళిన దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో ప్రధాన రోడ్డుతో పాటు వార్డు అంతర్గత రోడ్లులో వర్షం నీరు చేరడంతో దోమలకు నిలయంగా మారుతున్నాయి.

**ప్రత్యేక పాలనలో అలసత్వం.. పారిశుధ్యం అధ్వానం**

గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారింది. అనేక చోట్ల మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారి కంటిమీద కునుకు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల జ్వరాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కనీసం మురుగు కాలువల్లో ఎబేట్ ద్రావణం కానీ, బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. ఏటా వర్షాకాలంలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణకు చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం అది కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. అయితే జ్వర పీడితుల్లో చిన్నారులే అధికంగా ఉండడం ఆందోళనకు గురిచేస్తోంది.

**మూలనపడ్డ ఫాగింగ్ యంత్రాలు..**

పలు పంచాయతీల్లో ఫాగింగ్ యంత్రాలు ఉన్నా ప్రత్యేక పాలనలో వాటిని ముట్టుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీల్లో నిధుల లేమితో పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పారిశుధ్య లోపం, కలుషిత నీటితో పాటు ఇటీవల కురుస్తున్న వర్షాలతో జ్వరాలు ప్రబలుతున్నాయని ఆ గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా పరిశుభ్రతపై దృష్టి సారించకుంటే దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**గూడూరు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలను నిర్వహణకు సూచనలు చేయడంతో గూడూరు మండలం నుండి అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 32 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సహకారంతో ఎంపిక చేసి వారిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ గూడూరు మండలం గిరిజన ఆదివాసి వెనుకబడిన ప్రాంతమైనందున ఉపాధ్యాయులు మరింత శ్రద్ధగా నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే వారిగా తయారు చేయాలని ఈ సంవత్సరం 10 బాసర ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించినందుకు అభినందిస్తూ వచ్చే సంవత్సరం ప్రతిపా ఉన్నత పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ టి ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని గురువుని పూజించడం అనేది మన భారతదేశంలో అనాధికాలం నుండే వస్తుందని పూర్వం ఆశ్రమాలలో గురువు కు సేవ చేసుకుంటూ విద్యను అభ్యసించే వారిని ఆయన అన్నారు అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా శాలువా దండలతో మోమెంటులతో సర్టిఫికెట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో అద్ద గట్ల సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఫారూఖ్, సుజాత, అరవింద విద్యాలయం పింగళి శ్రీనివాస్,ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బోడ దూప్ సింగ్,రవిచంద్ర,ఆంగోతు ధర్మానాయక్, ఆదినారాయణ, దుబ్బగట్ల, రమేష్ బోడ రమేష్ అవార్డు గ్రహీతలు మల్లయ్య, సుజాత,సుమలత,సాంబయ్య, బాల్య, జగదీశ్వర్, రఘువీర్,సావిత్రి, పాల్గొన్నారు.





## జెసిబి ఓనర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక





**కొత్తగూడ, సెప్టెంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో నేడు కొత్తగూడ,గంగారం మండలాల్లో ఉన్న జెసిబి యజమానుల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఉమ్మడి మండలాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎస్ .కె.యాకూబ్ పాషా ను, ప్రధాన కార్యదర్శిగా పెద్దల్లాపురం గ్రామానికి చెందిన కోనూరు అశోక్ ను, కోశాధికారిగా ఓటాయి గ్రామానికి చెందిన రామును, ఉపాధ్యక్షులుగా గుంజేడు గ్రామానికి చెందిన రమేష్ ను, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన రవి ను, కార్యవర్గ సభ్యులుగా కే మహేందర్, శంకర్, శ్రీరాములను ఎన్నుకోవడం జరిగింది.

## అత్యధిక ధర పలికిన గణేష్ లడ్డూ





**జనగామ టౌన్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య** జనగామ ..తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, వినాయక లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్ధాల చరిత్ర. అయితే గత కొన్నేళ్లుగా తెలంగాణలో ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకన్న కుంటలో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది. మొత్తానికి 76వేల రూపాయలు లడ్డు వేలం పాటలో దక్కించుకున్న దంపతులు దాసరి రాజు సంధ్యారాణి వీరిని అయ్యగారు ఆశీర్వదించి ఎల్లవేళలా సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరారు ఇందులో కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు

# సమాజాన్ని మంచి భవిష్యత్తు వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులకే ఉంది

**- తల్లిదండ్రుల తరువాత మనకు సంపూర్ణత ఇచ్చేది గురువులే**

**- నీర్మాలలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం**

**దేవరుప్పుల సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య):** గురుపూజ్యోత్సవం అంటేనే ఒక స్ఫూర్తిదాయకమైన రోజు అని దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామ హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. భారతదేశపు రెండవ రాష్ట్రపతి, భారతరత్న, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ శనివారం వారి జన్మదినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్, అంగన్వాడి టీచర్లు నల్ల నిర్మల, లక్ష్మి లను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజాన్ని మంచి భవిష్యత్ వైపు నడిపించడానికి మనల్ని తీర్చిదిద్దే ఏ వ్యక్తినైనా మనం గురువుగా భావించవచ్చని, తల్లిదండ్రుల తర్వాత మనకు సంపూర్ణత ఇచ్చేది గురువు మాత్రమే అని వారు అన్నారు. గురువులకు నిజమైన స్ఫూర్తినిచ్చేలా గౌరవాన్ని ఇవ్వాలని సమాజంలో భవిష్యత్ తరాలను తీర్చిదిద్దగలిగే శక్తి విద్యారంగానికే ఉందని వారు అన్నారు. ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ చాలా ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని ఉపాధ్యాయుడి నుండి భారత రాష్ట్ర ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎదిగిన రాధాకృష్ణన్ కు ఉపాధ్యాయ వృత్తి అంటే చాలా ఇష్టమని ఉపాధ్యాయ వృత్తిలో మేము కొనసాగుతున్నందుకు మాకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులచే సన్మానం పొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ చంద్రకళ హెల్త్ అసిస్టెంట్ సుజన ఏఎన్ఎం పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అచ్చ సుదర్శన్‌కు భారత మాత శిక్షక్ రత్న జాతీయ అవార్డు 2025


(A special day to honour Bharat Mata and one's own mother)
11 September
BHARAT MATA ABHINANDAN SANGHTAN (REGD.)
Head Office :
Rajdhani House, Near Goshala Market, Bhiwani-127021 (Haryana)
Karnataka Unit
Bharat Mata Shikshak Ratna
National Award 2025
Achha Sudarshanampshm
MP PS CHERLAPALLY
TELANGANA
Your innovative and creative educational capabilities have made qualitative and positive changes in the field of education possible. For this invaluable contribution of yours, you are honored with Bharat Mata Shikshak Ratna National Award 2025 by Bharat Mata Abhinandan Organization (Karnataka Unit).
We wish you a bright future.
Dt. 05.09.2025

**నడికూడా సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య:** భారత్ మాత అభినందన్ సంఘటన (హర్యానా), కర్ణాటక యూనిట్ ద్వారా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అచ్చ సుదర్శన్ ను భారత మాత శిక్షక్ రత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డును ఆన్లైన్ ప్రోగ్రామ్ ద్వారా శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు అందజేయడం జరిగింది. అనంతరం భరత్ మాత అభినందన సంఘటన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పురుషోత్తం దాస్ మెటల్ తెలంగాణ రాష్ట్రం నుండి అచ్చ సుదర్శన్ ను ఈ అవార్డుకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 28 సంవత్సరాలుగా అచ్చ సుదర్శన్ కొనసాగుతూ పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు మరియు సృజనాత్మక నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉన్నత శిఖరాలకు పంపిస్తూ, విద్యా సామర్ధ్యాలను, విద్యా రంగంలో వస్తున్న గుణాత్మక మరియు సానుకూల మార్పులను సాధ్యం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నందుకు గాను భారత్ మాతా శిక్షక్ రత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని అన్నారు. ఈ ఆన్లైన్ ప్రోగ్రామ్ లో భరత్ మాత అభినందన సంఘటన కర్ణాటక ప్రెసిడెంట్ డాక్టర్ మలకప్ప అలియాస్ మహేష్ మరియు భేటీ బచావో బేటి పడావో భారత ప్రభుత్వం అంబాసిడర్, భారతదేశ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అయినా డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు కుమార్, మేకల సత్యపాల్, అంగన్వాడీ టీచర్స్ బీముడు లక్ష్మి, నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ అభినందించారు.

# రైతులలో యూరియా కోసం అసహనం పెరుగుతుందా

**- యూరియా కోసం వ్యవసాయ పనులు మానుకొని పట్టణానికి పరుగు పెట్టిన దొరకని యూరియా బస్తాలు**

**- పోలీస్ బందోబస్తు లేకుండా యూరియా పంపిణీ సాధ్యం కాదా**



**నడికుడ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య** నడికుడ మండలం తోపాటు జిల్లా వ్యాప్తంగా రైతులకు వరి మిర్చి పత్తి పంటలకు యూరియా బస్తాలతో పాటు కాంప్లెక్స్ బస్తాలు ఈ సీజన్లో అవసరం ఉంటాయి. పత్తి పంట ఖాతా పూత దశలో ఉండడం వరి పంట మొదటి కల్పి తీసి పిండి చెల్లె పరిస్థితిలో ఉండడం మిరప చెట్లను పెట్టుకుని పంట ఎదుగుదల కోసం యూరియాను వాడుతుంటారు. గత కొన్ని రోజుల నుండి ఆశించిన స్థాయిలో వర్షాలు పడుతుండడం మూలంగా రైతులు వ్యవసాయ పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తమ పంటలను కాపాడుకునేందుకు రైతులు మహిళా రైతులు ఆధార్ కార్డ్ పంట పాస్ పుస్తకాలను జిరాక్సు తీసుకొని పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. దాంతో వ్యవసాయ పనులలో రైతులకు నష్టం కూడా కనిపిస్తుంది. ఈ క్రమంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కొన్ని ప్రాంతాల్లో రాత్రి తెల్లవాళ్లు సైతం యూరియా బస్తాల కోసం రైతులు పడిగాపులు పడుతుండడం అయినప్పటికీ వారికి యూరియా బస్తాలు దొరకపోవడంతో అసహనం ఆందోళనలు నిరసనలు అధికారులపై దూషణలు పాల్పడుతున్నారు. రైతులు ఎక్కడ యూరియా బస్తాలు ఉన్నాయని సమాచారం సన్నిహితులు రాజకీయ నాయకులు ఇతర అధికారుల ద్వారా తెలుసుకొని యూరియా పంపిణీ చేసే ప్రాంతాలకు వెళ్లడంతో భారీ స్థాయిలో క్యూలైన్లు ఉండడం గంటల సమయం వెచ్చించినప్పటికీ తమ వంతు వచ్చేసరికి యూరియా బస్తాలు లేవని అధికారులు నిర్వాహకులు చెప్పడం తాము పని మానుకొని ఇప్పటివరకు ఉన్న దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులపై ఎదురు తిరిగే ప్రయత్నం వారిని దూషించడం కనిపిస్తుంది. ఆ వీడియోలు సోషల్ మీడియాలో విరివిగా ప్రచారం జరగడం ఆగ్రహం పెరుగుతుంది. ప్రధాన ప్రతిపక్షం టిఆర్ఎస్ నాయకులు గ్రామాలలో పర్యటనలు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో విఫలం చెందాయని ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వీడియో కష్టాలు ఉండేది కాదని వ్యవసాయ రెవిన్ ఇతర శాఖల అధికారులతో ముందస్తుగా సమీక్షలు నిర్వహించి ఏ ప్రాంతంలో ఎన్ని ఎరువుల బస్తాలు ఉన్నాయని అవసరం ఎంత ఉందని అధికారులతో సమీక్షలు నివేదికలు తీసుకొని అందుకు అవసరమైన యూరియా పంపిణీ చేసేవారని గుర్తు చేస్తున్నారు. రైతులకు యూరియా అందించని కాంగ్రెస్ నాయకులను రావు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీసి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. దాంతో కాంగ్రెస్ నాయకులు అధికారులపై రైతులు ఆగ్రాంగా ఉన్నట్టు సమాచారం.ఇప్పటికే యూరియా పంపిణీ చేసే ప్రాంతంలోకి వ్యవసాయ అధికారులు పోలీసుల సైతం చేరుకొని పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు అన్య చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ రైతుల్లో ఆగ్రహం తగ్గడం లేదు. యూరియా కంపెనీలో జరుగుతున్న సంఘటనలు కొందరు ప్రతిపక్షాలు వారికి సంబంధించిన నాయకులు పోస్టులు చేయడం కూడా సమస్య తీవ్రతను పెంచుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఎక్కడికైనా రైతులు తమకు అవసరమైన యూరియా గ్రామంలోని పంపిణీ చేయాలని రైతులు రైతు సంఘాల నేతలు. డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలు రైతులకు అవసరమైన యూనియన్ అందజేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం కొన్న మెరుపు.



# ఉపయుక్తమైన బోధనాభ్యసన సామగ్రి (టీ.యల్.యం) విద్యార్థుల ప్రదర్శన



**పాలకుర్తి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రం లో పాఠశాలలో మండలస్థాయి టీ.యల్.యం ల మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాలకుర్తి ఎంపీడీఓ రవీందర్, మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య విచ్చేసారు. అనంతరం మండలంలోని వివిధ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులతో కలసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అనేక అద్భుతమైన, ఆకర్ష ణీయమైన, విద్యార్థులకు తరగతి గదిలో ఎంతో ఉపయుక్తమైన బోధనాభ్యసన సామగ్రి టీ.యల్.యంను తీసుకోవచ్చి వాటిని ప్రదర్శించడం జరిగింది. అందులో ది బెస్ట్ గా విషయాల వారిగా తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ మరియు పరిసరాల విజ్ఞానం లోనుండి రెండు టీ.యల్.యం లను జిల్లాకు ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు తెలుగులో దేవగిరి సూర్యప్రకాష్,బి. సుఖేందర్,ఇంగ్లీష్ లో అఫ్రోజ్,అష్రఫ్ సుల్తానా, గణితం లో కే.రామానుజం ఎ.రాజ్ కుమార్, ఈ వి యస్ లో హేమలత ఆర్. శ్రీగౌరి, ప్రోత్సహకంగా ఇంగ్లీష్‌లో వి.అనుల కుమారి, తెలుగులో బి. లలిత వీరు జిల్లా స్థాయిలో 10వ తేదిన జరగబోయే జిల్లా స్థాయి టీ.యల్.యం ల మేళాలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ అందరు చాలా మంచి టీ.యల్.యం లను తీసుకొని వచ్చారు. వాటిలో సబ్జెక్టు వారీగా రెండు బెస్ట్ టీ.యల్.యం లను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను చూపి మన మండలానికి మంచి పేరు తేవాలని ఎంపికైనా ఉపాధ్యాయులను కోరుతూ వారికి అభిన ందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు,శోభారాణి, పి.రమేష్, అంజయ్య,గిరిధర్ అశోక్, శ్రీనివాసు, సరిళ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల, యంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం ‘చెప్పు’ కోలేని బాధలు

- చెప్పులు పెట్టి రైతుల ఎదురుచూపులు
- కంటికి కునుకు లేకుండా యూరియా కోసం రైతుల గోస



**దేవరప్పుల సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య):** యూరియా కోసం రైతులు చెప్పుకోలేని బాధలు పడుతూ.. చెప్పులు పెట్టి ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారు. దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామంలోని శనివారం రైతులు యూరియా కోసం కిసాన్ ఆగ్రో సేవా కేంద్రం ఎదుట బారులు తీరారు. రోజుల తరబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని, యూరియా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలన్నారు. యూరియా కోసం రైతులు పడుతున్న బాధలు, గోసలు ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని యూరియా విషయంలో ప్రభుత్వం మొండికేస్తుందని మండిపడ్డారు. రైతులపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధప్రాతిపదికన యూరియా అందించాలని డిమాండ్ చేశారు.



## టిజిఎన్పిడిసిఎల్ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా దిలీప్ కుమార్



**వరంగల్, సెప్టెంబర్ 06 :** వరంగల్ ఉమ్మడి జిల్లా తొర్రూర్ ప్రాంతానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ టి జి ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ కంపెనీ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన స్టేట్ వారిగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శు క్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీ గా సిహెచ్ నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం పని చేస్తున్నారు. వీరికి ఏఈలు అధికారులు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బివిపి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లు



**హసన్పర్తి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య)** భారత్ వికాస్ పరిషత్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని వై.ఎం.ఐ.ఎస్ లైబ్రరీలో శనివారం గురువందన్ చాత్ర అభినందన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బివిపి ఓరుగల్లు శాఖ నుండి నాగార్జున హై స్కూల్, నాగార్జున ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ ఆడెపు వెంకటేశ్వర్లు ను సన్మానించారు. విద్యా ఆధ్యాత్మికత విభాగంలో ఆయన అందిస్తున్న సేవలకు గాను స్ఫూర్తి పురస్కార్ 2025 అవార్డును కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి అన్నదానం సుబ్రహ్మణ్యం,బివిపి ప్రాంత అధ్యక్షుడు నాగేశ్వర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. వెంకటేశ్వర్లు వరంగల్ దేశాయిపేట రోడ్డులోని నిర్వహిస్తున్న నాగార్జున విద్యాసంస్థల ద్వారా 1000 మందికి పైగా విద్యనందించగా వారిలో ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారు. పేద, అనాథ దివ్యంగ విద్యార్థులకు ఉచిత విద్యార్థి అందిస్తున్నారు. వరంగల్లో కైలాసగిరి దేవాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేశారు. ఈ దేవాలయ ప్రాంగణంలో అతిపెద్ద కాలభైరవ విగ్రహం, 30 ఫీట్ల ఎత్తుగల శివపార్వతుల విగ్రహంతో పాటు గణేశ, కార్తికేయ, అయ్యప్ప, హనుమ, బ్రహ్మ విగ్రహాలను సైతం ఒకే చోట ఏర్పాటు చేశారు. బివిపి రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నందున ఓరుగల్లు బివిపి బాధ్యులు డాక్టర్ సుధీర్ కుమార్, సత్యనారాయణ, చంచలగర్వాల్, గోవిందరాజులు, రామారావు, వెంకట్రెడ్డి, సంతోష్ రెడ్డి, పలివెల వివేకానంద ప్రసాద్ ఆయనను అభినందించారు.

## ఉపాధ్యాయురాలు అజ్మీర వనజకు సన్మానం



**గూడూరు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య):** మండలంలోని దామరవంచ బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో హిందీ బోధిస్తున్న అజ్మీర వనజ కు శనివారం రోజున మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి రవి కుమార్ ఎస్ టి ఓ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా అజ్మీర వనజ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్నారు.

## చెన్నారావుపేట మండలంలో

# ఎమ్మెల్యే దొంతి సుడిగాలి పర్యటన





### - పలు కుటుంబాలకు పరామర్శ

**చెన్నారావుపేట సెప్టెంబర్ 6 న్యూస్ సూర్య..** చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాటు అన్ని కొన్ని గ్రామాలలో దొంతి మాధవరెడ్డి సుడిగాలి పర్యటన చేసి పలువురిని పరామర్శించారు. ఇందులోఉమ్మడి ఎల్లాయగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూక్య బాలాజీ తండ్రి భూక్య దేవ్లా ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అక్కల్ చెడ కట్టయ్యపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకు కర్ణాకర్ రెడ్డి తల్లి మంకు శశిరేఖ ప్రమాదవశత్తు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంత కుమార్ తల్లి బొంత కనుకమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, కొండపర్తి కృష్ణమోహన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, అనంతరం తడక నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని,అంద్రరామిరెడ్డి తల్లి మృతి చెందడంతో వారి కుటుంబంతో పాటు పలు కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు పార్టీ భరోసాగా ఉంటుందని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్, కేతిరి వీరారెడ్డి, కుండే కుమారస్వామి, బొంత శ్రీను, ననుమాస కరుణాకర్, చెవ్వ వెంకన్న, బండి పద్మ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ తండాలో ఘనంగా వినాయక నిమజ్జనం



**గూడూరు సెప్టెంబర్ 6 మేజర్‌న్యూస్ (సూర్య):** మండలంలోని దామరవంచ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ తండాలో శనివారం రోజున ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మానుకోట ఆదివాసి జిల్లా చైర్మన్ భూక్య పద్మ భద్ర నాయక్ భూక్య అనూష బీమా నాయక్ లక్ష్మీ తండ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధి పనులు

### - కాంగ్రెస్ పార్టీనాయకులు రాస వెంకట్రెడ్డి

### - సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నెల్లికుదురు సెప్టెంబర్ 6 మెజర్ న్యూస్ (సూర్య) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిత్యం గ్రామాలలో అభివృద్ధి కొనసాగుతుందనికాంగ్రెస్ పార్టీ నాయకులు రాస వెంకట్రెడ్డిఅన్నారు.శనివారం మండలంలోనిరావిరాల గ్రామ 9వ వార్డులోఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతోకాంగ్రెస్ పార్టీ నాయకులు సిసి రోడ్డుపనులను కొబ్బరికాయలుకొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులుకత్తుల కృష్ణ,రేఖ అశోక్,కత్తుల వెంకన్న,కత్తులయాకాంతం, బత్తిని పార్థసారథి,వద్ది నరేష్,పున్నపురితిసంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్యాయత్నం

**ఇనుగుర్తి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):** గడ్డి మందు తాగి ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సంగెం యాకన్న మొదటి భార్య కుమార్తె సంగెం రచన (18) శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో ఇంటి వద్ద ఎవరు లేని సమయాన గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు.చికిత్స కోసం మహబూబాబాద్ లోని పొనుగోటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఇది ఇలా ఉండగా యువతి చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోవడం బాధాకరం.

## మండలంలోని రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు

### - స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఏ ఓ అబ్దుల్ మాలిక్



**గూడూరు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ):** మండలంలోని రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఏవో అబ్దుల్ మాలిక్ లు అన్నారు మండలంలోని వడ్డెర గూడెం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు ఏవో అబ్దుల్ మాలిక్ లో మాట్లాడుతూ ఇకనుంచి యూరియా పంపిణీ క్లస్టర్ల వారిగా పంపిణీ చేస్తామని మండలంలో 5 క్లస్టర్లు ఉన్నాయని ఈ క్లస్టర్ల ద్వారా రైతులు యూరియాను తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగ భవాని ఎస్ఐ గిరిధర్ రెడ్డి ఇన్చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ ఏఈ లు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**శాయంపేట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య :** శాయంపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సభా ప్రాంగణంలో గురుపూజోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సభకు మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి సభకు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాయంపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మరియు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 98 శాతంతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ముందువరుసలో నిలిచిందని అన్నారు. ఈ అభివృద్ధికి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనలు అభినందనీయమని, ఉపాధ్యాయుల సేవలు ఇకముందు కూడా విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత మరింతగా ఉండాలని అన్నారు. అన్ని యాజమాన్యాల పరిధిలో సుమారు 27 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సన్మానం చేశారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కుమార్, సారయ్య,రమేష్,శ్రీలత, మాధవి, జనార్ధన్, మరియు ఉపాధ్యాయ సంఘ నేతలు మంత్రి శ్రీనివాస్,రాజా, యుగేందర్,రాజిరెడ్డి,సురేందర్, భాస్కర్ రావు, మల్లయ్య, రాజబాబు, పాల్గొన్నారు.

## పోషణ మాసం సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న సూపర్వైజర్



**కొడకండ్ల సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య )** కొడకండ్ల మండలంలోని ఐక్యతండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ సెంటర్లో శనివారం రోజున పోషణ మాసం కార్యక్రమం చేయడం జరిగింది. పోషణ మాసం కార్యక్రమంలో సూపర్వైజర్ పాల్గొని ఇట్టి కార్యక్రమంలో హ్యాండ్ వాష్, అన్నప్రాసన, అవగాహనపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ,పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, పిల్లలు, తల్లులు, అమ్మాయిలు మొదలైన వారు పాల్గొన్నారు.

# మత్తులో యువత జీవితం చిత్తు

- రాత్రి సమయంలో మితిమీరుతున్న ఆగడాలు
- యువత పెడదారి వ్యసనాలకు బానిసలవుతోన్న వైనం
- దురలవాట్లకు దూరంగా ఉంటే యువత భవిత ఉన్నతం







**దేవరుప్పుల సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య):** నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంటుందని అంటారు. కానీ ప్రస్తుత కాలంలో బాల్యం నుంచి చెడు వ్యసనాలకు బానిసలై యువత తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కొంత మంది యువత ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని కష్టపడుతుంటే, చాలామంది యువత మాత్రం ఎటువంటి లక్ష్యం లేకుండా సెల్ ఫోన్లు, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను బానిసలుగా మారుతున్నారు. మరికొందరు సరదాల కోసం మందు తాగుతూ, సిగరెట్టు కాల్చుతూ, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ, మారణాయుధాలతో రీల్స్ చేస్తూ విచ్చలవిడితనం ప్రదర్శిస్తున్నారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక, విద్య నేర్పే గురువుల భయం లేక యువత పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఆలోచన పరిణితి, జీవితంలో ఉన్నతి తధ్యమని, యువత స్నేహితుల ప్రభావం వల్ల చెడు అలవాట్లకు గురయ్యే అవకాశం లేకపోలేదని, యుక్త వయసులో యుక్తితో ఆలోచించి చెడు స్నేహానికి దూరంగా ఉంటే పొగాకు, ధూమపానం, మద్యపానం వంటి దురాలవాట్లకు గురికారని మేధావులు విద్యావేత్తలు ప్రముఖులు తల్లిదండ్రులు సూచిస్తున్నారు. ఇకనైనా యువత దురాలవాట్లకు దూరంగా ఉంటే యువత భవిత ఉన్నతమవుతుందని, యువత తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అంటున్నారు.

# రైతులపై టోకెన్లు విసిరేసిన ఆగ్రోస్ యజమాని

## ఎరువుల కోసం వచ్చిన రైతులను చూసి ఊరు చివర టోకెన్ పంపిణీ



**నెల్లికుదురు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)** ఆరుకాలం కష్టపడే రైతులకు ఓపికగా టోకెన్లు ఇవ్వలేక విసుగుతో టోకెన్లను రైతులపై విసిరేసితనకు సంబంధం లేదంటూ ఆగ్రహంతో ఆగ్రోస్2 యజమాని వెళ్ళిపోయాడు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఊరు చివర ఉన్న రైతువేదిక వద్దఒక ప్రణాళిక లైను ఏదీ లేకుండా రైతుల మధ్యలోఉండి కూపన్లు ఇవ్వడంతో ఎరువుల కోసంఆశగాచూస్తున్న రైతులు ఒకరిని మించి ఒకరు మాకు కావాలని కూపన్ల వద్దకు వెళ్లడంతో విసిగిపోయిన ఆగ్రోస్ యజమాని కూపన్లను రైతుల చుట్టూ విసరడంతో తొక్కిసలాటకు గురైంది. అందరి కోసం ధాన్యం పండించే రైతుకు కనీసం కూపన్లు పంచడానికి ఓపిక లేకుండా రైతులను కష్టానికి వదిలేయడం ఏంటని, రైతుల గోడును ఎవరికి చెప్పాలో అర్థం కాక ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.






# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పాలకుర్తి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో గ్రామ మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, మాజీ ఎంపీటీసీ ధార శంకరయ్య ల ఆధ్వర్యంలో పాఠశాలఉపాధ్యాయులు రాంమోహన్ రావు, వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, లావణ్య కుమారి,నూర్జహాన్ బేగం లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనం ను, మరియు ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యత వివరించి, విద్యార్థులు కూడా మంచి పౌరులుగా ఎదగాలని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల దాత ధార నాగయ్య రిటైర్డ్ టీచర్, ఎ.ఎ.పి.సి చైర్ పర్సన్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సుధా హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన ఆర్య వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీ బీజాల నవీన్ గుప్తా**



**పాలకుర్తి సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) :** పాలకుర్తి మండల కేంద్రం లో గల సుధా హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఆటలు పాటల పోటీలు నిర్వహించడం, విద్యార్థులచే ప్రత్యేకంగా ప్రతి ఉపాధ్యాయున్ని మెమెంటో, బహుమతి తో పాటు శాలువా కప్పి సత్కరించారు, ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజాల నవీన్ గుప్తా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదికి మించి మన ప్రయాణాన్ని ప్రభావితం చేసే మార్గదర్శకులు ఉపాధ్యాయులు. వారు నేర్చుకోవడానికి, పెరగడానికి మరియు మన ఉత్తమ వ్యక్తులుగా రూపాంతరం చెందడానికి సహాయపడే జ్ఞానం, విలువలు మరియు జీవిత నైపుణ్యాలను నింపుతారు, ఉపాధ్యాయ రంగాన్ని ఎంచుకున్న ప్రతి వ్యక్తి గొప్పవారే అని తెలిపారు, స్కూల్ కరెస్పాండంట్ రాపాక విజయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ద్వారా ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంగా విద్యార్థులను తీర్చి దిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ వి ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ గందే వేణు, సాంస్కృతిక చైర్మన్ మాదాస హరీష్, మండల అధ్యక్షులు బీజ్జల సోమన్న, మండల కోశాధికారి బొగ్గారపు వెంకన్న, నాయకులు లగిశెట్టి శేఖర్, కొండా సునీల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేడు కొత్తకొండ వీరన్న ఆలయం మూసివేత



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య):** చంద్రగ్రహణం సందర్భంగా నేడు (ఆదివారం) ప్రముఖ శైవ క్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని మూసివేస్తు న్నట్లు (ద్వారబంధనం) ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.కిషన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న సోమవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ అనంతరం వీరభద్ర స్వామి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు సహకరించాలని కోరారు.

# గ్రామ పంచాయతీల వారిగా
# రైతులను గుర్తించి యూరియా పంపిణీ





**- మండల వ్యవసాయ అధికారి రాంజీ**


**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 6** మండలంలో సాగు రైతులకు పట్టా పుస్తకం కలిగిన రైతులు తమ పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఆర్ఐ, ఎమ్ఆర్ఓ, ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీలకు యూరియా పంపిణీపై మిటింగ్ ఏర్పాటు చేసి యూరియా పంపిణిపై చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అధికారుల సమన్వయంతో రైతులకు యూరియా పంపిణీ చెయ్యడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతులు, పట్టా పాస్ పుస్తకం లేని రైతులు సంబంధిత రెవిన్యూ అధికారుల, మండల వ్యవసాయ విస్తరణ అధికారితో ధ్రువీకరణ పత్రం తీసుకొన్న సాగు రైతులకు యూరియా అందించడం జరుగుతుందని,మండలంలో రైతులు గమనించాలని అధికారులు కోరుతున్నారు. మండలంలో రైతులకు యూరియా ఏ గ్రామ, రెవిన్యూ, సొసైటీ పరిధిలో ఉన్న,వారికి గ్రామ,రెవిన్యూ పరిధిలోనే యూరియా ఆ ప్రాంతంలోనే పంపిణీ జరుగుతుందని,ఒక ప్రాంతంలో ఉన్నవారికి,మరో ప్రాంతంలో యూరియా అందుబాటులో ఉండదని,ఏ గ్రామం వారికీ ఆ గ్రామంలోనే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు,రెవిన్యూ అధికారులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కుడా చైర్మన్ ఇనగాల జన్మదిన వేడుకలు

**- ఇనుగాల పై అభిమానంతో పుట్టినరోజు తండోపతండాలుగా రక్తదానం చేసిన ఇనగాల అభిమానులు**

**- జాతరను తలపించిన ఎన్ ఎస్సార్ లోని ఇనుగాల అభిమానుల రక్తదానం**

**- రక్తదానం చేసిన ఇనగాల అభిమానులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి**



**ఆత్మకూరు సెప్టెంబరు 06, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం అత్మకూరు మండలంలోని గుడెపాడు సెంటర్లోని ఎన్ ఎస్ ఆర్ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలూ ఇనగాల అభిమానులు తండోపతండాలుగా హాజరై ఉత్సాహవంతులై రక్తదానం చేశారు. పరకాల నియోజకవర్గం లోని ఉన్నటువంటి వివిధ మండలాల నుండి గ్రామ గ్రామం నుండి తరలివచ్చిన కార్యకర్తలు గ్రామాల వైస్ గా ఇనుగాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మండలాలవైజుగా ఇనగాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి తన పుట్టినరోజుకు ఉత్సాహంతో హాజరై రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుడా చైర్మన్ ఇనగాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏరుకొండ రవీందర్



**ఆత్మకూరు సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):** వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆత్మకూరు మాజీ పి ఏ సి ఎస్ సొసైటీ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ స్వయంగా హైదరాబాద్‌లోని వెంకట్రాంరెడ్డి నివాసానికి వెళ్లి పూలమాల వేసి, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, “ఆత్మకూరు ప్రాంతానికి ఢిల్లీ స్థాయిలో గుర్తింపు రావడానికి మీరు చేసిన కృషి అపారమైనది. మా ఊరి గౌరవం, ప్రతిష్టను దేశస్థాయిలో నిలబెట్టిన వ్యక్తి మీరు. ఆత్మకూరు సొసైటీ తరఫున, గ్రామ ప్రజల తరఫున మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను” అని పేర్కొన్నారు. ఇనుగాల వెంకట్రాంరెడ్డి నాయకత్వం, కృషి, ప్రజల పట్ల చూపుతున్న సేవాస్ఫూర్తిని ఎల్లప్పుడూ ఆదర్శంగా తీసుకోవాలని రవీందర్ తెలిపారు.

# ఎంపిటిసి జెడ్పీటీసీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు ఖరారు



**కొడకండ్ల సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)** త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పీ టిసీ ఎన్నికల కు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో జెడ్పీటీసీ1 ఎంపిటిసిలకు9, మొత్తం 61 పోలింగ్ కేంద్రాల ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ విషయం పై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే రాజకీయ పార్టీ నాయకులు సమావేశంలో అభ్యంతరాలు వ్యక్తం చేయొచ్చు అన్ని తెలిపారు.

# ఎంపిటిసి, జెడ్పిటిసిల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రచురణ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండలంలో శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టులు మరియు పోలింగ్ కేంద్రాలను డ్రాఫ్ట్ పబ్లికేషన్ అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి మరియు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రచురించారు..

# ఆత్మకూరులో ఘనంగా కుడా చైర్మన్ ఇనగాల పుట్టినరోజు వేడుకలు



**ఆత్మకూరు సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మన ప్రియతమ నాయకులు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి బర్త్ డే సందర్భంగా బర్త్డే వేడుకలు ఆత్మకూరులో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీ చిలువేరు రాజు ఇనుగాల వెంకట్రాంరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీ మంద ప్రవీణ్, అక్కంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి చిరంజీవి, పోలేపాక వినోద్, సిలువేరు వేణు, సిలువేరు మధు, మాదాసి రంజిత్ మాదాసి పైడి, ఈసం పెల్లి రమణ, దారంగుల రాజ్ కుమార్, రాయరాకుల ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది